[2010] 4 S.C.R. 402

బహదూర్ సింగ్

వర్సెస్

హర్యానా రాష్ట్రము

(ప్రత్యేక అనుమతి పిటిషన్ (క్రిమినల్) నెం.5523/2009)

ఏప్రిల్ 6, 2010

[న్యాయమూర్తులు: శ్రీ అల్తమస్ కబీర్ మరియు శ్రీ సిరియక్ జోసెఫ్.]

*మాదక ద్రవ్యములు మరియు మానసిక ప్రభావకారక పదార్ధముల చట్టము, 1985 – సెక్షనులు 42 మరియు 57 – ఏ ఆవరణము యొక్క తాళము చెవులు ముద్దాయి యొక్క స్వాధీనములో ఉన్నాయో అందు నుండి నిషేధిత పదార్ధములు స్వాధీనము చేసుకొనుట – దిగువ న్యాయస్థాముల చేత దోషిగా నిరూపించబడుట – సెక్షన్లు 42 మరియు 57 ను ఉల్లంగించినారని వాదించినారు – సెక్షను 42 ను ఉల్లంఘించినందు వలన, ముద్దాయికి ఎలాంటి ప్రతికూలము జరుగనట్లయితే అది విచారణను నిరర్ధకము చేయదు. నిర్ణయం: సెక్షను 57 తప్పనిసరి కాదు. వాస్తవానికి సెక్షనుల క్రింద నియమాలను పాటించుట జరిగింది. ముద్దాయి కూడా నిషే త వస్తువులను కలిగి ఉన్నట్లు గుర్తించారు.*

రహస్య సమాచారము ప్రకారము, పోలీసు వారు ముద్దాయి ఇంటిపైన దాడి చేసినారు. ప్రశ్నించగా అతడు ఆరు బస్తాల నల్లమందు గడ్డిని ఒక గదిలో వుంచి తాళము వేసినాడని, దాని యొక్క తాళము చెవి తన దగ్గరే వున్నదని వెల్లడించినాడు. అతను గదిని తెరచిన అనంతరము ఆరు బస్తాల నిషే త పధార్ధము గది నుండి స్వాధీనము చేసుకొనబడింది. విచారణ న్యాయస్థానము అతన్ని దోషిగా ప్రకటించింది. ఉన్నత న్యాయస్థానము దోష నిర్ధారణను సమర్ధించింది కానీ, శిక్షను మాత్రము తగ్గించింది.

ప్రతే క అనుమతి దరఖాస్తు నందు, మాదక ద్రవ్యములు మరియు మానసిక ప్రభావకారక పదార్ధముల చట్టము, 1985 యందు కల సెక్షనులు 42 మరియు 57 యొక్క నియమాలు తప్పనిసరిగా పాటించకుండా ఉల్లంఘించుట వలన విచారణ నిరర్ధకమైనదని ముద్దాయి

వాదించినాడు మరియు పిటిషనర్ నిషేధిత వస్తువులను ఉద్దేశపూర్వకంగా తన స్వాధీనములో కలిగి ఉన్నాడని అనకూడదని, పిటిషనర్ వాదించినాడు.

ప్రతే క అనుమతి పిటిషన్ ను కొట్టివేస్తూ, ఈ న్యాయస్థానము

తీర్పు: 1.1. మాదక ద్రవ్యములు మరియు మానసిక ప్రభావకారక పదార్థముల చట్టము, 1985 యందు కల సెక్షనులు 42 మరియు 57 యొక్క తప్పనిసరి ఆచరణ ఉల్లంగించుట వలన, పిటిషనర్ కి యెలాంటి ప్రతికూలత జరగనట్లైన విచారణ నిరర్ధకమైనది కాదు. అంతేకాక, సెక్షను 42 యొక్క ఆచరణ సరియైనంత జరిగిందా లేదా అన్నది, ప్రతి కేసు నందు నిర్ణయించవలెనన్నది వాస్తవము. [410-A-B]

1.2. సాంకేతిక పరిజ్ఞానము యొక్క పురోగతి వలన మరియు సమాచార మార్పు నందు అందుబాటులో గల అధిక వేగము వలన, NDPS చట్టం నందలి నియమాలను, సెక్షను 42 తో సహ, అన్నియు మార్పు చెందిన సందర్భములను అనుసరించి చదువుకోవాలి. సెక్షను 42 నియమమును అనుసరించుట యందు కాగలిగే ఆలస్యము ఫలితంగా నేరస్తుడు తప్పించుకొనుట లేదా నిషిద్ధ పదార్థములను తొలగించుట జరుగవచ్చును, ఒకవేళ చేరిన సమాచారమును తదుపరి తమపై అధికారులకు చేరవేసిన దాన్ని కూడా గణనీయమైన ఆచరణగానే పరిగణించవచ్చు. [పేరా 12] [409-C-D]

1.3. ప్రస్తుత కేసు నందు, దర్యాప్తు అధికారి సంఘటన స్థలమునకు చేరిన వెంటనే, అతను తన యొక్క తక్షణ పై అధికారికి వైర్లెస్ సమాచారాన్ని పంపినాడు, నిషిద్ధ పదార్థమును స్వాధీనము చేసుకొన్న తరువాత, స్వాధీనము చేసుకొన్న స్థలము నుండి అన్ని పరిస్థితులను మరియు వాస్తవాలను తెలియజేస్తూ ఒక నివేదికను రక్షక భట నిలయమునకు పంపినాడు, దాని ఆధారముగా ప్రథమ సమాచార నివేదిక తయారు చేయబడి, దానిని స్థానిక న్యాయాధికారికి మరియు ఉన్నత రక్షక భటాధికారులకు పంపబడింది. అందువలన, అట్లు NDPS చట్టము యొక్క సెక్షన్ 42 నియమము గణనీయముగా అనుసరించబడింది, మరియు రహస్య సమాచారాన్ని గ్రంథస్తము చేసి దాన్ని తమ యొక్క తక్షణ అధికారులకు పంపనందువలన ముద్దాయికి ఎలాంటి ప్రతికూలత కలుగలేదు. [పేరా 12][409-E-H]

*కర్నైల్ సింగ్ వర్సెస్ హర్యానా రాష్ట్రము* (2009) 8 SCC అనుసరించబడింది.

*పంజాబ్ రాష్ట్రము వర్సెస్ బల్బీర్ సింగ్* (1994) 3 SCC 299); *సజన్ అబ్రాహిం వర్సెస్ కేరళ రాష్ట్రము* (2001) 6 SCC 692 ఆధారపడబడింది.

*రెవెన్యూ సంచాలకుల కార్యాలయము మరియు మరొకరు వర్సెస్ మహమ్మద్ నిసార్ హోలియా* (2008) 2 SCC 370; *అబ్దుల్ రషీద్ ఇబ్రాహిం మన్సురి వర్సెస్ గుజరాత్ రాష్ట్రము* (2000) SCC (Crl) 496, సూచించబడింది.

2. NDPS చట్టము నందలి 57 సెక్షనును పాటించుట తప్పనిసరి కాదు, మరియు, ఏది ఏమైనప్పటికి, పిటిషనర్ ని నిర్బందించుట, నిషేధిత పదార్థముల జప్తు, స్థానిక రక్షక భట నిలయమునకు తెలియచేయబడింది, దాని ఆధారంగా ప్రథమ సమాచార నివేదిక తయారు చేయబడింది. [పేరా 14] [410-B-C]

3. పిటిషనర్, తనకు తెలిసి నిషే త పదార్థము తన స్వాధీనములో కలిగి వున్నప్పుడు కనుగొనబడినదని, ఆరు సంచుల నల్ల మందు గడ్డి, ఒక్కొక్క సంచి యందు 32 కిలోగ్రాములు కలిగినవి, ఒక గది యందు వుంచబడి, దేని తాళము చెవి అతని స్వాధీనము నందు కలదో, దాన్ని అతని నుండి స్వాధీనము చేసుకొనబడినదని చెప్పుట సరియైనది కాదు. [పేరా 15] [410-D-E]

కేసు లా సూచన:

| | | |
|---|---|---|
| (2008) 2 SCC 370 | సూచించబడింది | పేరా 4 |
| (2000) SCC (Crl) 496 | సూచించబడింది | పేరా 5 |
| (2001) 6 SCC 692 | ఆధారపడబడింది | పేరా 12 |
| (2009) 8 SCC 539 | అనుసరించబడింది | పేరా 13 |

క్రిమినలు అప్పిలేటు అధికార పరిధి: SLP ( క్రిమినల్ ) నెం.5523/2009.

పంజాబ్ మరియు హర్యానా ఉన్నత న్యాయస్థానము, చండీగఢ్ యొక్క క్రిమినల్ అప్పీల్ నెం.107-DB/2000 నందు 12-2-2009 నాడు ప్రకటించిన తీర్పు మరియు ఉత్తరువుల నుండి.

పిటిషనర్ తరపున: శ్రీ ఆర్.కె. తలవార్ మరియు యష్ పాల్ ఢింగ్రా.

ప్రతివాది తరపున: శ్రీ రావు రంజిత్.

న్యాయస్థానము యొక్క తీర్పు న్యాయమూర్తి శ్రీ అల్తమస్ కబీర్ చేత ప్రకటించబడింది.

1. పిటిషనర్ మాదక ద్రవ్యములు మరియు మానసిక ప్రభావకారక పదార్ధముల చట్టము, 1985 నందలీ సెక్షన్ 15 ప్రకారము శిక్షింపబడే నేరమునకు దోషిగా నిర్ణయింపబడి (ఇక పైన ఎన్‌డిపిఎస్ చట్టముగా సూచింపబడుతుంది) 12 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, మరియు ఒక లక్ష రూపాయల జరిమానా విధింపబడినాడు, జరిమానా చెల్లింపబడని పక్షమున ఇంకా మూడు సంవత్సరముల కఠిన కరగార శిక్షతో శిక్షింపబడినాడు. పిటిషనర్ పైన అతడు ఆరు సంచుల, ఒక్కొక్క సంచి 32 కిలోల నల్ల మందు గడ్డి ఎలాంటి అనుమతి లేకుండా కలిగి ఉన్నాడని నిందారోపణ చేయబడి, విచారణ న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయస్తానము చేత రుజువు చేయబడింది. శ్రీ ఆర్.కే. తలవార్, పిటిషనర్ ని న్యాయవాది చేత చేయబడిన నివేదనలు శ్లాగించుట కొరకై, కేసు యొక్క వాస్తవములను చెప్పుట అవసరమై వున్నది.

2. డిసెంబరు 2, 1995 నాడు, గీయన్ సింగ్, తనకి అధికారి, అతని రక్షక భట అధికారులతో తనేసర్–ఝుంస రహదారి యందు గల భవాని కేర మలుపు వద్ద గస్తీ విధి నిర్వర్తించుచున్నాడు. అప్పుడు అతనికి, ఇచ్చటి పిటిషనర్, సింగపూర్ లోని అతని ఇంటి వద్ద నల్లమందు గడ్డిని అమ్ముతున్నాడని, ఒకవేళ దాడి జరిపినట్లైతే దానిని స్వాధీనపరుచుకొన వచ్చునని రహస్య సమాచారము పొందినాడు. ఈ లోగా సంపురన్ సింగ్ యొక్క కుమారుడైన సుఖదేవ్ సింగ్ అట్టి స్థలమునకు చేరుకొని, అతను రక్షక భట సమూహమునందు పంచాయతీదారునిగా చేరినాడు. తదనంతరము పోలీసు వారు పిటిషనర్ ఇంటిపై దాడి జరిపినారు, అప్పుడు అతను హాజరుగా వున్నాడు, అతనిని ప్రశ్నించగా తాను ఆరు సంచులు, గోధుమ గడ్డి క్రింద దాచి, ఒక గదిలో దాచి ఉంచినానని మరియు దాని తాళము చెవులు తన వద్ద వున్నవని తెలిపినాడు. పిటిషనర్ ని అట్టి వెల్లడింపు వివరణ వ్రాయబడి, అతడి వేలుముద్ర దానిపై అంటించబడి, సాక్షులచే ధృవీకరించబడింది. తదనంతరము, గీయన్ సింగ్, రక్షక భట ఉప–పర్యవేక్షణ అధికారి, కురుక్షేత్రకు వైర్లెస్ సమాచారము పంపినాడు, అతను వెంటనే అట్టి స్థలమునకు చేరుకొన్నాడు, అతనితో పాటుగా, పిటిషనర్ పోలీసు వారిని గదిలోని తీసుకొని పోయి, తన వద్ద గల తాళము చెవితో, ప్రశ్నార్ధకముగా వున్న గది తాళము తెరిచి మరియు అట్టి గది నుండి గోధుమ గడ్డి క్రింద వుంచబడిన, ఆరు సంచులు, ఒక్కోటి 32 కిలోగ్రాములది, నల్లమందు గడ్డి గల దానిని, స్వాధీనము చేసుకొన్నారు. తరువాత, అవసరమైన రీతిగా, జప్తు చేయబడిన నిషేధిత పదార్ధముల నుండి నమూనాలు తీసుకొని, మిగిలిన నల్ల మందు గడ్డిని, మూసి ముద్రవేసి, ప్రత్యేకమైన వ్రాతపూర్వక సమాచారము, సాక్షులతో ధృవీకరించబడిన దాని ద్వారా స్వా నములోనికి తీసుకొని, దానిని ఒక నివేదిక ద్వారా రక్షక భట నిలయమునకు పంపినాడు, దాని పైన ఆధారపడి ప్రథమ సమాచారము (Exh B-1) నమోదు చేయబడింది. స్థలము యొక్క ఒక

నమూనా చిత్రమును మరియు సాక్షుల వాజ్మూలమును కూడా నమోదు చేసినారు. దర్యాప్తు పూర్తి అయిన అనంతరమ, కురుక్షేత్ర ప్రత్యేక న్యాయస్థానము ముందు నేరారోపణ పత్రమును దాఖలు చేసినాడు. పిటిషనర్ పై NDPS చట్టము నందలి సెక్షను 15 యొక్క నియమము ప్రకారము నేరారోపణ పత్రము రూపొందించినారు, దానికి పిటిషనర్ నేరము చేయలేదని వాదించి, విచారణ చేయవలసినదిగా కోరినాడు. అభియోగదారుని చేత ప్రవేశపట్టబడిన సాక్ష్యముల ఆధారముగా, పిటిషనర్ పైన మోపడిన నేరము చేసినట్లుగా కనుగొనబడి, అతని దోష నిరూపణ చేయబడి, ముందు సూచించిన రీతిలో శిక్షింపబడినాడు.

3. దోష నిరూపణ మరియు శిక్ష ద్వారా ఖిన్నుడైన పిటిషనర్, ఉన్నత న్యాయస్థానము నందు క్రిమినల్ అప్పీలు నెం.107-DB/2000 ను దాఖలు చేసినాడు, అట్టి అప్పీలు నందు జైలు శిక్షను 12 సంవత్సరముల నుండి 10 సంవత్సరములకు తగ్గిస్తూ, అప్పీలు పాక్షికంగా అనుమతించబడింది. విచారణ న్యాయస్థానము యొక్క మిగతా తీర్పును భంగపరుచలేము.

4. పిటిషనర్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ R.K. తలవార్, విచారణ న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయస్థానము, రెండు న్యాయస్థాముల యొక్క తీర్పులను, ముఖ్యముగా రెండు ఆధారములపై విమర్శించినాడు. అతడు NDPS చట్టము నందలి సెక్షన్లు 42 మరియు నియమములను పాటించకపోవుట వల్ల అభియోగదారుల యొక్క కేసు నిరర్ధకమైనదని నొక్కి చెప్పినాడు. అతను, రకరకములైన తీర్పులందు తీర్మానించినట్లుగా NDPS చట్టము నందలి సెక్షన్ 42 మరియు 57 నియమములను పాటించుట తప్పనిసరి అనియు, దర్యాప్తు సంస్థ అవి పాటించకపోవుట వలన, దానిపై ఆధారపడి చేసిన దర్యాప్తు మరియు దానిపై ఆధారపడి చేసిన విచారణ నిరర్ధకమైనవని నివేదించినాడు. ఈ సందర్భములో శ్రీ తలవార్, ఈ న్యాయస్థానము చేత ప్రకటింపబడిన *రెవెన్యూ సంచాలకుల కార్యాలయము మరియు మరొకరు వర్సెస్ మహమ్మద్ నిసార్ హోలియా (2008) SCC 370)* కు సూచన చేసినాడు. అందు, మిగతా విషయములతో పాటుగా – యెవరితే ఆ సమాచారాన్ని స్వీకరించినారో ఆయన దాన్ని వ్రాతగా మార్చకపోవుటువలన, తదుపరి వేరొకరి చేత అట్లు చేయబడుట వలన, శాసన ప్రకారము అవసరమైన సెక్షన్ 42 నియమాన్ని పాటించకపోవుట వలన, ఉన్నత న్యాయస్థానము ముద్దాయి పైన విధించబడిన దోషనిరూపణను సరియైన విధంగా కొట్టివేసింది. శ్రీ తలవార్, NDPS చట్టము నందలి సెక్షను 42 యొక్క నియమాలను పాటించలేదన్న ఆధారము పైన, ఈ న్యాయస్థానము ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పును సంరక్షించింది.

5. శ్రీ తలవార్ గారు కర్నైల్ సింగ్ వర్సెస్ హర్యానా రాష్ట్రము [(2009) 8 SCC 539] నందు రాజ్యాంగ ధర్మసనము యొక్క తీర్పు గురుంచి ప్రస్తావించినారు. అందు 2-10-2001 నుండి సెక్షను 42 యొక్క సవరణ ప్రభావము, సమయము పంపుట యందు "వెంటనే" నుండి "72 గంటల లోపు" అనుదాని ప్రభావము, ఈ న్యాయస్థానము అబ్దుల్ రషీద్ ఇబ్రహిం మన్సురి వర్సెస్ గుజరాత్ రాష్ట్రము [(2000)SCC (Cri) 496] *మరియు సజన్ అబ్రహం వర్సెస్ కేరళ రాష్ట్రము [(2001) 6 SCC 692]* ల యందు వెలువరించిన తీర్పులను చరవాణి (మొబైల్ ఫోన్) మరియు వైర్లెస్ యొక్క ఆవిర్భావము అనంతరము అత్యవసర పరిస్థితుల యందు వాటి ఉయోగము పరిశీలించింది. రాజ్యాంగ ధర్మాసనము సరిపోయినంత మరియు గణనీయంగా సెక్షను 42 యొక్క పాటించుట జరిగిందా లేదా అన్నది ప్రతి కేసు యొక్క వాస్తవాల దృష్ట్యా తీర్మానించవలెనని లేదా సెక్షను 42 ను పాటించకపోవుట వలన, ఒకవేళ అది ముద్దాయికి ప్రతికూలముగ లేనట్లయితే, ఇతర విధంగా, విచారణ నిరర్ధకము కాదు.

6. శ్రీ తలవార్, NDPS చట్టము నందలి సెక్షన్ 57 యొక్క నియమాలు పాటించనప్పటికి, అయినంత వరకు, పిటిషనర్ రక్షక భట అధికారులచే నిర్బంధిచబడిన తరువాత, నిర్దిష్ట సమయము లోపల, అట్టి నిర్బంధమునకు మరియు జప్తుకు సంబందించిన, అన్ని వివరములతో కూడిన సమగ్ర నివేదిక అతని సత్వర అధికారులకు పంపనట్లయితే కూడా అట్టి అభియోగము, పైన చూపబడిన లోపముల వల్ల నిరర్ధకమవుతుంది.

7. పైన వివరించిన రెండు అంశాలే కాకుండా, శ్రీ తలవార్, పిటిషనర్, తాను నల్లమందు గడ్డిని కలిగియున్నాననే స్పృహలో లేడని, నల్లమందు గడ్డి కలిగిన సంచులు అతని ఆవరణ నుండి స్వాధీనపరుచుకొన్నంత మాత్రమున అది తనంత తానుగా "ఇష్ట పూర్వకంగా" కలిగి వున్నదన విషయము స్థాపించబడదు, అని ప్రార్ధించినాడు. శ్రీ తలవార్, ఏది ఏమైనప్పటికి, దర్యాప్తు సంస్త తప్పనిసరి అయిన సెక్షన్లు 42 మరియు 52 యొక్క నియమాలను పాటించుటకు విఫలమైనందు వలన, ఇచ్చట పిటిషనర్ ని విచారణ, దోష నిరూపణ మరియు శిక్ష నిరర్ధకమవుతాయని అందువలన ఉన్నత న్యాయస్థానము దానిని సమర్ధించుట యందు తప్పిదము చేసిందని నివేదించినాడు.

8. హర్యానా రాష్ట్రము తరపున హాజరవుతున్న శ్రీ రావు రణజీత్, న్యాయవాది శ్రీ తలవార్ గారి నివేదనలు ఖండిస్తూ, ఎలక్ట్రానిక్ ఉపకరణములను అంటే వైర్లెస్ మరియు చరవాణిలను కనుగొనుట సెక్షను 42 నిమమును పాటించవలయునన్న నియమము, ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము దృష్ట్యా, చాలా వరకు నీరుకారిందన్న విషయాన్ని నివేదించినాడు. శ్రీ రణజీత్, అట్టి పరిశీలనకు

ముందు కూడా, ఈ న్యాయస్థానము సాజన్ అబ్రహమ్ కేసు (పైన ఉదహరించినది) నందు అత్యవసర పరిస్థితులలో సెక్షను 42 యొక్క నియమములను కచ్చితంగా పాటించుట సాధ్యము కాకపోవచ్చునియు, ఎందుకంటే అట్టి నియమమును పాటించుట యందు కలిగే ఆలస్యము వలన అపరాధి నిషే త పదార్ధమును తొలగించుటకు సహాయపడవచ్చును లేదా అక్కడి నుండి పరారీ అయిపోయి నిషేదిత పదార్ధమును జప్తు చేయకుండా చేసి అట్టి దాడిని నిరర్ధకము చేయవచ్చును. అతడు సాజన్ అబ్రహమ్ కేసు (పైన ఉదహరించినది) నందు గస్తీ విధులలో వున్న అధికారికి సెక్షను 42 యొక్క ఉప-సెక్షను (1) మరియు (2) ను పాటించుట సాధ్యపడకపోవచ్చునియు, ఎందుకంటే ముద్దాయిని పట్టుకొను పన్నాగము ఆలస్యము చేయవచ్చుననియు అందువలన అతను పారిపోయే అవకాశము కలదని, ఈ న్యాయస్థానము తీర్మానించిన విషయాన్ని సూచించినాడు.

9. పై చట్టమునందలి సెక్షను 57 ను ఉల్లంగించుట గురించినంత వరకు – అది తప్పనిసరి కాదని మరియు తప్పనిసరిగా ఆచరించుట అభియోగదారుల కేసును నిరర్ధకము చేయదని, ఎందుకంటే FIR నకళ్ళు, ముద్దాయి యొక్క నిర్బందము మరియు నిషేదిత పదార్ధము యొక్క జప్తు, తన పై అధికారులకు, సంబంధిత అధికారుల ద్వారా, కేసు నమోదు గురుంచి వెంటనే తెలియచేసినాడు. ఇది గణనీయమైనదిగానే భావించబడుతుందని, అట్టి నివేదిక లేనంత మాత్రమున ముద్దాయికి ప్రతికూలత జరిగిందని చెప్పజాలము. ఇట్టి సెక్షన్ యొక్క ప్రభావము తప్పనిసరి అయినది కానందువలన, ఎప్పుడైతే దాని గణనీయమైన ఆచరణ వున్నాదో, అది అభియోగదారుని కేసు నిరర్ధకము కాజాలదు.

10. శ్రీ రణజీత్ *పంజాబ్ రాష్ట్రము వర్సెస్ బల్బీర్ సింగ్ [(1994) 3 SCC 299]* నందలి తీర్పునకు కూడా సూచన చేసినారు - అందు కూడా అదేవిధమైన అభిప్రాయము వ్యక్త పరచినారు మరియు అట్టి అభిప్రాయముపై ఈ న్యాయస్థానము సాజన్ అబ్రహమ్ కేసు(పైన ఉదహరించినది)ను తీర్మానించుటకు ఆధారపడింది. శ్రీ రణజీత్ ఇచట ప్రశ్నించబడిన తీర్పు నందు కలుగచేసుకొనుటను అనుమతించుటకు, ఈ ప్రత్యేక అనుమతి పిటిషన్ నందు ఎలాంటి ఆధారములను లేవనెత్తలేదని మనవి చేసినాడు.

11. మేము సంబంధిత కక్షిదారుల తరఫున చేసిన నివేదనలు అలకించినాము మరియు హర్యా రాష్ట్రము తరఫున హాజరైన శ్రీ రావు రంజిత్ గారి నివేదనలు ఆమోదించుటకు మొగ్గు చెపుతున్నాము.

12. సాంకేతిక పరిజ్ఞానము యొక్క పురోగతి వలన మరియు సమాచార మార్పునందు అందుబాటులో కల అధిక వేగము వలన, NDPS చట్టం నందలి నియమాలను, సెక్షను 42 తో సహా, అన్నియు మార్పు చెందిన సందర్భములను అనుసరించి చదువుకోవాలి అన్న విషయాన్ని గమనించలేకుండా వుండలేకపోతున్నాము. అంతే కాకుండా సాజన్ అబ్రహమ్ కేసు (పైన ఉదహరించినది) నందు వ్యక్త పరచిన అభిప్రాయము సెక్షను 42 నియమమును అనుసరించుట యందు కలిగే ఆలస్యము ఫలితంగా నేరస్తుడు తప్పించుకొనుట యందు లేదా నిసిద్ధ పదార్థములను తొలగించుట జరుగవచ్చును; ఒకవేళ చేరిన సమాచారమును తదుపరి తమ పై అధికారులకు చేరవేసినదాని కూడా గణనీయమైన ఆచరణగానే పరిగణించవచ్చు. ప్రస్తుత కేసు నందు, దర్యాప్తు అధికారి సంఘటన స్థలమునకు చేరిన వెంటనే, ఉప రక్షక భట పర్యవేక్షణ అధికారి, కురుక్షేత్ర, ఎవరైతే తన తక్షణ పై అధికా , అతనికి వైర్లెస్ ద్వారా సమాచారాన్ని పంపినాడు; నిషిద్ధ పదార్ధమును స్వాధీనము చేసుకొన్న తరువాత, స్వాధీనము చేసుకొన్న స్థలము నుండి అన్నీ పరిస్థితులను మరియు వాస్తవాలను తెలియచేస్తూ ఒక నివేదికను రక్షక భట నిలయమునకు పంపినాడు, దాని ఆధారముగా ప్రథమ సమాచార నివేదిక తయారు చేయబడి, దానిని స్థానిక న్యాయాధికారికి మరియు ఉన్నత రక్షక భటాధికారులకు పంపబడింది. ఉన్నత న్యాయస్థానము తీర్మానించినట్లుగా అందువలన, అట్లు NDPS చట్టము యొక్క సెక్షన్ 42 నియమము గణనీయముగా అనుసరించబడింది, మరియు రహస్య సమాచారాన్ని గ్రంధస్తము చేసి దాన్ని తమ యొక్క తక్షణ అధికారులకు పంపనందువలన ముద్దాయికి ఎలాంటి ప్రతికూలత కలుగలేదు.

13. అంతే కాకుండా, సాజన్ అబ్రహం కేసు (పైన ఉదహరించబడినది) నందలి తీర్పు మరియు రాజ్యాంగ ధర్మాసనము యొక్క కర్నైల్ సింగ్ కేసు (పైన ఉదహరించినది) నందలి తీర్పు ఒకవేళ సెక్షన్ 42 నందలి నియమాలు పాటించకపోవుట వల్ల, అది ముద్దాయికి ఎలాంటి ప్రతికూలత కానిదయినట్లయితే విచారణ నిరర్ధకము కాదన్న విషయము స్పష్ట పరిచింది. ఇంక, సరిపోయినంతగా మరియు గణనీయంగా సెక్షను 42 యొక్క నియమమును పాటించుట జరిగిందా లేదా అన్నది ప్రతి కేసు యొక్క వాస్తవాల దృష్ట్యా తీర్మానించవలెను.

14. NDPS చట్టము నందలి సెక్షను 57 నియమమును పాటించు సంగతి గురించినంత వరకు, ఇంతకు ముందు ఈ న్యాయస్థానము సూచించిన విధముగా, అది తప్పనిసరి కాదు అని తెలిపింది, మరియు, ఏది ఏమయినప్పటికి, పిటిషనర్ ని నిర్బంధించుట, నిశేధిత పదార్థముల జప్తు, స్థానిక రక్షక భట నిలయమునకు తెలియచేయబడింది, దాని ఆధారంగా ప్రధమ సమాచార నివేదిక తయారు చేయబడింది.

15. ఆరు సంచులు, 32 కిలోగ్రాముల నల్ల మందు గడ్డి కలిగిన ప్రతి సంచి, పిటిషనర్ ఆధీనములో కలిగిన ఆవరణము యందలి గది నుండి, దేని తాళము చెవిఐతే, అతని అధీనము నందు కలదో, దాని ద్వారా తెరచినాడు అన్న వాస్తవము దృష్ట్యా, పిటిషనర్ తనకు తెలిసి, నల్లమందు గడ్డిని కలిగి వున్నాడు అన్న దాని గురుంచి చేసిన వాదనను మేము ఒప్పుకొనలేకున్నాము.

16. ప్రత్యేక అనుమతి పిటిషన్ నందు మేము ఎట్టి యోగ్యతను కనుగొనలేదు, అందువలన అది కొట్టివేయబడినది.

ప్రత్యేక అనుమతి పిటిషన్ కొట్టివేయబడింది.

అనువదించబడిన ఆంగ్ల పుటలు: 9

సంబందిత తెలుగు పుటలు:11

అనువాదకుడు: BVS